19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 9 డిసెంబరు 2025 | పేజీలు 8

# సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు







**యర్రగొండపాలెంకు జాతీయస్థాయి బంగారు పతకంతో గుర్తింపు**

**ప్రజాసేవలో వైపాలెం అధికారుల పనితీరు స్ఫూర్తిదాయకం**

**యాస్పిరేషనల్ బ్లాక్ విజేతలకు అభినందనలు**

**రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి**

**రిమ్స్ ఆడిటోరియంలో అధికార, సిబ్బందిని ఘనంగా సన్మానించిన కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే దామచర్ల, ఎరిక్షన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సమిష్టిగా సమన్వయంతో పని చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. బంగారు పథకాన్ని సాధించడం ద్వారా ఎర్రగొండపాలెం యాస్పిరేషనల్ బ్లాక్ సాధించిన విజయమే దీనికి నిదర్శనమన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన ప్రభుత్వ సిబ్బందికి అభినందన కార్యక్రమాన్ని జిల్లా ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎర్రగొండపాలెం మండల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు జిల్లా మొత్తానికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. వీరి అనుభవాలతో జిల్లా మొత్తాన్నీ ఇదేవిధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ప్రణాళికలు

మిగతా 8లో









# ఒంగోలుకు త్వరలో బీచ్‌రోడ్డు, ఎయిర్‌పోర్టు

**రూ.130 కోట్లతో డ్రైనేజీల నిర్మాణం**

**రూ.40 కోట్లతో విద్యుత్తు లైన్ల ఏర్పాటు**

**విశాలవంతమైన రహదారుల నిర్మాణం**

**'బిపిఎస్, ఎల్ఆర్ఎస్‌లను వినియోగించుకోవాలి**

**మార్చి 11 వరకు మాత్రమే అవకాశం**

**త్వరలో మెప్మా దొంగలను గుర్తిస్తాం**

**క్షేత్రస్థాయి విచారణ అనంతరం చర్యలు**

**మీడియాతో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మెప్మాలో జరిగిన అవినీతిపై పూర్తి స్థాయి విచారణ జరుగుతోందని, త్వరలో నివేదిక ఆధారంగా దొంగలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ స్పష్టం చేశారు. నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిపిఎస్ స్కీంను ప్రకటించింది. ఈ స్కీం ద్వారా అనుమతులు లేకుండా ప్లాను తీసుకోకుండా నిర్మించిన భవనాలు, ఆపార్టుమెంట్లు, ఇల్లు, డీవియేషన్‌తో కట్టిన నిర్మాణాలకు తగిన ఫీజు చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం కల్పించబడింది. అందులో

మిగతా 8లో



## రాడార్ కేంద్రానికి 1.50 ఎకరాల భూమి కేటాయించాలి

**బాపట్ల కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్**

సూర్యప్రతినిధి, బాపట్ల

అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులు భూసేకరణ వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. భూ సేకరణ ప్రక్రియపై అనుబంధ శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. నిజాంపట్నం మండలంలో రాడార్ కేంద్రానికి 1.50 ఎకరాల భూమి కేటాయించాలని కలెక్టర్ చెప్పారు. నిడ్ క్యాప్ ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడానికి బయోమాస్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు మార్టూరులో 100 ఎకరాల భూమి కేటాయించాలని

మిగతా 8లో

# ప్రజల ఆశయాలే తెదేపా పునాది

- ఎన్టీఆర్ చైతన్య రథయాత్ర రాజకీయాల్లో మహా విప్లవం
- అన్ని వర్గాలకు రాజకీయాల్లో ప్రాధాన్యం
- జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర
- అధినేత చంద్రబాబుపై నమ్మకంతో ప్రజల మద్దతు
- భావజాలం-చరిత్రపై ఎమ్మెల్యే ఏలూరి శిక్షణ

సూర్యప్రతినిధి, ఒంగోలు

తెలుగు ప్రజల ఆశయాలే టిడిపి పునాది అని, టిడిపి గుర్తు గుడిసె-చక్రం-నాగలి, పసుపు జెండా, సైకిల్ అన్ని కలిపి తెలుగువారి జీవన విధానం, గ్రామీణ విలువలు, శ్రామికుల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం, భావజాలం, చరిత్రపై మండల పార్టీ అధ్యక్షులకు స శిక్షణా శిబిరం టిడిపి జాతీయ కార్యాలయం మంగళగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు. పసుపు జెండా శుభం-సంపదలకు ప్రతీక కాగా, గుడిసె-నాగలి-చక్రం రైతు-శ్రామికకృషిని సూచిస్తాయని, సైకిల్ సామాన్యుడి పురోగతికి ప్రతీక అని వ్యాఖ్యానించారు.

ఒక పార్టీ కాదు అది ఉద్యమం ఉన్నతవర్గాలకు మాత్రమే పరిమితమైన రాజకీయాల్లో అట్టడుగు వర్గాలకు, వృత్తి నిపుణులకు, విద్యావేత్తలకు నాయకత్వ అవకాశాలు ఇచ్చింది



ఎన్టీఆర్ ఆవేశం టిడిపిని ఎన్టీ రామారావు రాజకీయ పార్టీగా కాకుండా తెలుగు ఆత్మగౌరవ ఉద్యమంగా ప్రారంభించారని ఏలూరి గుర్తుచేశారు. ఆనాడు ఒక్క టిడిపే అని అన్నారు. జిఎంసి బాలయోగి, ఎర్రన్నాయుడు, తదితరులు అలాగే కెసిఆర్, రేవంత్ రెడ్డి వంటి అనేక మంది

మిగతా 8లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పిజిఆర్ఎస్ అర్జీలపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రజా సమస్యల పరిష్కారం కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజల సమస్యల పరిష్కార అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి వాటికి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ప్రజా సమస్యల అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు ఆన్లైన్లో పంపించినప్పటికీ వాటిని కొంతమంది అధికారులు చూడటం లేదని, అట్లు చూడని వారిపై చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు. మార్టూరు



మండలంలో ఎక్కువగా అర్జీలు రావటానికి గల కారణాలపై ఆయన ఆరా తీశారు. అర్జీలను ప్రీ ఆడిట్ చేయుటలో కొన్ని మండలాల పనితీరు సరిగా లేదని, వాటికి సంబంధించిన జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ముఖ్య ప్రముఖుల నుండి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో నాణ్యమైన చక్కని ఎండార్స్మెంట్ ద్వారా అర్జీదారునికి అందజేయాలని, అర్జీల ఆడిటింగ్ విషయంలో అర్జీదారునికి అవగాహన కల్పించే విధంగా, అదే సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలపై, కార్యాలయాల పనితీరుపై ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పిడి డిఆర్డిఏ లవన్న, జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## అబాకస్ పోటీల్లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ





నిజాంపట్నం, మేజర్‌న్యూస్:గుంటూరు ఏటి అగ్రహారం లోని సెంట్రల్ పబ్లిక్ స్కూల్ విశ్వం ఎడ్యుటిక్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ ఆదివారం నిర్వహించిన జోనల్ స్థాయి అబాకస్ పోటీలలో నిజాంపట్నం ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ నాయుడు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబాకస్ జోనల్ స్థాయిలో 45 పాఠశాలల నుండి 1050 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో ఆక్స్ ఫర్డ్ స్కూల్ నుండి తోటకూర గోపీచంద్ 8వ తరగతి నుండి ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.బెల్లంకొండ జీవన్ 8వ తరగతి ,క్రరీ వినయ్ ఒకటవ తరగతి నుండి ద్వితీయ బహుమతులు పొందారు. బహుమతులు పొందిన విద్యార్థులను ఆక్స్ ఫర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు నస్సూర్యయ్య,కరస్పాండెంట్ ప్రసాద్,ఉపాధ్యాయులు కలిసి అభినందనలు తెలియజేశారు.

## పిజిఆర్ఎస్‌కు మూడు అర్జీలు: తహసీల్దార్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు పిజిఆర్ఎస్‌కు 3 అర్జీ లు వచ్చినట్లు తహశీల్దారు ఏం శ్రీనివాసరావు తెలిపారు.సోమవారం తహశీల్దార్ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ ఇంటికి డూప్లికేట్ పట్టా కావాలని ఒక అర్జీ,మహిళా డెత్ సర్టిఫికెట్ కోసం రెండవ అర్జీ,హౌస్ నిర్మించుకుని మరల హౌసింగ్ దరఖాస్తు చేసుకున్న అర్జీ వచ్చినట్లు తెలిపారు.వీటిలో రెండు అర్జీలు ఆయా శాఖలకు పంపించి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. మూడవ అర్జీ కి ఒకసారి కట్టుకున్న తర్వాత రెండోసారి కి అవకాశం ఉండద న్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ అనగాని శాంత లక్ష్మి,ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కొరతపై కలెక్టర్‌కు వినతి

చీరాల మేజర్‌న్యూస్: చీరాల, వేటపాలెం మండలాల్లో యూరియా ఎరువుల కొరత తీవ్రంగా ఉందని రైతులు సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వరి, మొక్కజొన్న సాగుకు యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, చీరాల సొసైటీ ఎరువులు తేలేదని ఆరోపించారు. ఆర్బీకేల్లోనూ సరఫరా లేకపోవడంతో బయట అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందని తెలిపారు. సొసైటీ, ఆర్బీకేల ద్వారా వెంటనే యూరియా సరఫరా చేయాలని వైఎస్సార్ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి, దేవ సహాయం తదితరులు కలెక్టర్‌ను కోరారు.



## శ్రీ ప్రసన్నాంజనేయస్వామి అన్నదానానికి విరాళం

అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి వారి అన్నదాన సత్రంలో ఒకరోజు అన్నదానం నిర్వహణకు అద్దంకి పట్టణానికి చెందిన మారం హనుమంతరావు కుమారుడు వరప్రసాదరావు పుట్టినరోజు సందర్భంగా నిత్యాన్నదానానికి 10,116 రూపాయలు పాలక మండల అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్ రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బత్తుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ వాలీబాల్ జట్టు సెంట్రల్ జోన్ ఛాంపియన్స్



వేటపాలెం మేజర్‌న్యూస్: జె.ఎన్.టి.యు కె సెంట్రల్ జోన్ ఉమెన్స్ వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల మహిళా వాలీబాల్ జట్టు అద్భుత ప్రతిభతో విన్నర్స్‌గా నిలిచింది. ఈ విజయాన్ని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, శ్రీమంతుల లక్ష్మణరావు సోమవారం ప్రకటిం చారు. ఆర్ కె ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఫైనల్స్‌లో సెయింట్ మేరీస్ ఇంజినీరింగ్ కళాశాల, గుంటూరు జట్టును ఓడించి విజయం సాధించినట్లు ప్రిన్సిపాల్ డా. కె. జగదీశ్ బాబు తెలిపారు. జట్టు విజయానికి వ్యాయామ అధ్యాపకుడు అన్నం శ్రీనివాసరావు కీలకంగా వ్యవహరించారన్నారు ఎంసిఏ విభాగం నుండి సి.హెచ్. సుష్మ, డి. నిషిత, కె. ఉమా మహేశ్వరి, వై. భూమిక, ఎంబిఏ విభాగం నుండి కె. పూజిత, ఎంటెక్ నుండి కె. అనిత, సివిల్ నుండి కె. హారిక, సైబర్ సెక్యూరిటీ నుండి వి. మానస, ఐటీ నుండి బి. ప్రవల్లికలు పోటీల్లో పాల్గొని విజయంలో తమ వంతు పాత్ర పోషించారు. ఈ విజయంపై విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు జట్టుకు అభినందనలు తెలియజేశారు.



## చర్చి నిర్మాణానికి ఐదు లక్షల విరాళం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మరింత చేరువై నిజ దేవుని గ్రహించుకునే అవకాశం ప్రజలకు కలగాలని గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కతేపల్లి షాలెం రాజు తెలియజేశారు,సోమవారం మండలంలోని చెన్నుపల్లి వారి పాలెం లో నూతనంగా నిర్మించిన బేతేలు ప్రార్థన మందిరం ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా షాలెం రాజు మాట్లాడుతూ రేపల్లె పరిసర ప్రాంతాల్లో బేతేలు ప్రార్థన మందిరం ద్వారా ప్రజలు నిజ దేవుణ్ణి తెలుసుకునే విధంగా సువార్త అందించబడుతుందని గుర్తు చేశారు. ఈ ప్రార్థన మందిరం ద్వారా పరిసర ప్రాంత ప్రజలకు మేలు జరగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చర్చి నిర్మాణం కోసం ఐదు లక్షల రెండు రూపాయలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ ముత్తిరెడ్డి ఎలీషా,వివిధ సంఘాల పాస్టర్లు,గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు, సంఘస్తులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీలకు షేక్ షోయబ్ ఎంపిక



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో జరిగిన జోనల్ స్థాయి అబాకస్ కాంపిటీషన్లో శ్రీ భార్గవి హై స్కూల్ కు చెందిన రెండో తరగతి విద్యార్థి షేక్ షోయబ్ స్టార్ జూనియర్ స్థాయిలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పేరాల వెంకట సురేష్ తెలిపారు. అదేవిధంగా షోయబ్ ను ఉత్తమ ప్రతిభను కనబరిచే విధంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలు మార్పు బేబీని కూడా ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల నుండి పోటీలలో పాల్గొన్న మరో పదకొండమంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీని కరస్పాండెంట్ మాట్లాడుతూ జనవరిలో జరిగే అబాక రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు దివ్య,సాహితి, సత్యవతి, లక్ష్మీ ప్రసన్న రిజ్వానా, ప్రేమావతి, నవీన్, చక్రవర్తి, సునీత, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వస్త్ర బహుకరణ వేడుకలో వైసిపి ఇన్‌ఛార్జి చింతలపూడి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం,9వ వార్డులో నివాసం ఉంటున్న పట్టణ వైఎస్ఆర్‌పి బీసీ సెల్ అధ్యక్షుడు పాదర్తి చిరంజీవి కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుకలు శ్రీ షిర్డీ సాయిబాబా కళ్యాణ మండపం నందు సోమవారం జరిగాయి. ఈ వేడుకలకు వైఎస్ఆర్‌పి అద్దంగా నియోజకవర్గ ఇన్చార్జ్ చింతలపూడి అశోక్ కుమార్ హాజరై చిన్నారి పేర్నితరాయ్ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్పీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణ మూర్తి, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## బాపట్ల షికోకాయి స్కూల్ విద్యార్థులు ప్రతిభ



బాపట్ల, మేజర్‌న్యూస్: నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ గుంటూరు(2025) ఆధ్వర్యంలో జరిగిన 23వ మెగా కరాటే పోటీల్లో బాపట్ల షికోకాయి కరాటే స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు స్కూల్ నిర్వాహకులు ఎర్ర నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. గుంటూరు లోని ఎన్టీఆర్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ గుంటూరు(2025) ఆధ్వర్యంలో జరిగిన 23వ మెగా కరాటే పోటీల వివిధ విభాగాల్లో 15 మంది విద్యార్థులకు కటా, కుమితే లో మెడల్స్ సాధించారు. కాగా అండర్ -14 కుమితే విభాగంలో ఆరాధ్య గోల్డ్ మెడల్ సాధించింది. అండర్- 11 కటా విభాగంలో కే.తన్విష్, బి. అక్షర, ఎం. ఇప్రాని గోల్డ్ మెడల్ సాధించారు. ఫైటింగ్ లో టి .అనన్య గోల్డ్, కటా విభాగంలో సిల్వర్ మెడల్ చేజిక్కించుకుంది. ఏ. వైష్ణవ్ సిల్వర్ మెడల్ సాధించాడు. అలాగే అండర్-9 విభాగంలో కటాలో కె. లౌక్య, ఐశ్వర్య బ్రాంజ్ మెడల్ సాధించారు. జి. క్రియాన్ష్, బి. అభిరామ్ బంగారు పతకం సాధించారు. కె. తన్విష్ సిల్వర్ మెడల్ సాధించగా, బి అక్షర గోల్డ్ మెడల్ సాధించింది. అబ్దుల్ అస్లాం కటాలో గోల్డ్ మెడల్ సాధించగా, ఫైటింగ్ లో సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నాడు. వి. అద్రిత దివ్య, టి. ప్రహర్షిత సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా డి. ఎస్. పి పోతురాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో అతి చిన్న వయసులోనే కరాటే పోటీలు నిర్వహిం చడం వారిలో ఉన్న పోటీ తత్వాన్ని వెలికి తీయ టమే అన్నారు. అనంతరం విజేతలకు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

## క్రిస్మస్ స్టార్ ఏర్పాటు

చిన్నగంజాం మేజర్‌న్యూస్: చిన్నగంజాం అంబేద్కర్ ఎంప్లాయిస్ అసోసియేషన్, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో క్రిస్మస్ స్టార్‌ను ఏర్పాటు చేశారు. క్రిస్మస్ క్యారల్స్‌లో భాగంగా తొలి ఆతిథ్యంగా మేడికొండ కోటేశ్వరరావు దంపతుల గృహంలో చిన్నారులకు స్వీట్లు, హాటు, బిస్కెట్ ప్యాకెట్లు, టీ పంపిణీ చేశారు. రెండవ ఆతిథ్యంగా అంబేద్కర్ నగర్లో గేర జెమ్మి విలియమ్స్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. పాయసం కూడా అందజేశారు. కార్యక్రమంలో మేషక్ బాబు, విన్సెంట్ విల్లి, జాయ్ రిబెక్కా, డేవిడ్ విలియమ్స్‌తో పాటు 120 మంది చిన్నారులు పాల్గొన్నారు.

# వగ్గంపల్లిలో ప్రభుత్వ భూమి దోపిడీ చర్యలు కావాలి

- సర్వే నెంబర్ 305లో కోట్ల విలువైన ప్రభుత్వ భూమిపై అక్రమ సాగు
- ప్రజా విజ్ఞప్తుల దినంలో వరుసగా రెండు ఫిర్యాదులు
- వీఆర్వోలు, సర్వేయర్లతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసిన తహసీల్దార్
- అక్రమ పాగా నిర్ధారితమైతే జెసిబితో నేలమట్టం చేయాలని స్పష్టమైన ఆదేశాలు



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో ప్రభుత్వ భూములపై జరుగుతున్న భారీ స్థాయి ఆక్రమణలు ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేపుతున్నాయి. సర్వే నెంబర్ 305, గ్రామంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను యదేచ్చగా ఆక్రమించి వందల ఎకరాలపై పంటలు సాగు చేస్తున్నారనే విషయంపై గ్రామస్తులు కఠినంగా స్పందించారు.సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినంలో గ్రామానికి చెందిన పలువురు తహసీల్దార్ ఆర్. వాసుదేవరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, సర్వే 305లో జరుగు భూదోపిడీ వెంటనే ఆపి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని కోరారు. అదే సమయంలో గ్రామానికి చెందిన ఉప్పుగండ్ల రమేష్ కూడా వేరు ఫిర్యాదుతో గ్రామంలోని సర్వే నెంబర్ 305, పలుచోట్ల ప్రభుత్వ భూములను వందల ఎకరాల చొప్పున ఆక్రమించి సాగు చేస్తున్నారని వివరించారు. ఒకే అంశంపై వరుసగా రెండు అర్జీలు రావడంతో తహసీల్దార్ విషయాన్ని అత్యంత ప్రాధాన్యంగా పరిగణించారు. వెంటనే ఇద్దరు వీఆర్వోలు, ముగ్గురు సర్వేయర్లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ భూముల యథార్థ స్థితిని స్థలంలోనే ధృవీకరించేందుకు ఆదేశాలు జారీ చేశారు. అక్రమ ఆక్రమణలు నిర్ధారితమైతే జెసిబితో పూర్తిగా తొలగించాలని తహసీల్దార్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తహసిల్దార్ వాసుదేవరావు తెలిపారు.

# గోకులం షెడ్‌కు భూమిపూజ చేసిన టిడిపినేత బాలకేశవరెడ్డి




సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పశుపోషకుల సంక్షేమానికి ప్రతిష్టాత్మకంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద నిర్మిస్తున్న గోకులంషెడ్లు నిర్మాణంలో మండలంలోని కోవిలంపాడు పంచాయతీకి మంజూరైన గోకులంషెడ్లు నిర్మాణానికి సోమవారం గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి,పలువురు నాయకులు భూమిపూజ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు పశురైతుల సంక్షేమం కోసం ఉపాధిహామీ పథకం కింద గోకులంషెడ్లు నిర్మిస్తున్నట్లు నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచించారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తూ నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నట్లు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అమడసాని బాలకేశవరెడ్డి, డి.మోహనరెడ్డి, నాయుడు వెంకటనారాయణ, పి.నారాయణరావు, షేక్ నాయబ్ రసూల్, ఖాజావలి, ఖలీల్, నవీన్,పలువురు స్థానికులు, పశురైతులు పాల్గొన్నారు.




## టిడిపి కార్యాలయానికి బడే నాయబ్ రసూల్ ఎల్ఇడి టివి అందజేత

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి కార్యాలయానికి మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి సీనియర్ నాయకులు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రపూర్, మహారాష్ట్ర) సుమారు 45వేల రూపాయలు విలువగల ఎల్ఇడి టివిని బహుకరించారు. సోమవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్ కు బడేనాయబ్ రసూల్ కుటుంబ సభ్యులచే టివిని అందజేశారు. ఈ సందర్భంగా బొబ్బూరిరమేష్ మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి క్రమశిక్షణ కలిగిన నాయకునిగా టిడిపికి అండగా నిలబడుతూ సమాజసేవలు, పార్టీ కార్యక్రమాలను స్వంతఖర్చుతో నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతున్న బడేనాయబ్ రసూల్ దాతృత్వానికి అభినందన కృతజ్ఞతలు అని అంతేకాకుండా గత ఎన్నికల్లో టిడిపి గెలుపుకోసం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి గెలుపుకు విశేషకృషి చేసిన బడేనాయబ్ రసూల్‌కు రానున్న రోజుల్లో టిడిపి మరింత గుర్తింపు ఇస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ అన్నారు.

# మార్కాపురం జిల్లా చేయడం అభినందనీయం



పొదిలి, మేజర్‌న్యూస్: వెనుకపడ్డ ప్రాంతమైన మార్కాపురంను జిల్లా చేయడం అభినందనీయమని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మార్కాపురంను జిల్లాగా ప్రకటించడం పట్ల సోమవారం మండలంలోని కుంచేపల్లి గ్రామంలో కుంచేపల్లి సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ డేవిడ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల అనిల్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డిలు తమ మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేశారన్నారు. దీంతో వెనుకబడ్డ మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గుర్తింపు తెచ్చిన గిద్దలూరు మానవతా శాఖ

### శాఖ అభినందించిన జిల్లా ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాసరెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పెన్షనర్ కార్యాలయంలో గిద్దలూరు మానవతా శాఖ నిర్వహించిన సమావేశానికి శాఖ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాసరెడ్డి, జిల్లా శాఖ డైరెక్టర్ యం.ఏసోబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కపురం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మానవతశాఖ డైరెక్టర్ ఏసోబులు మాట్లాడుతూ గిద్దలూరు స్మశాన వాటికను అభివృద్ధి పరిచి అందరికీ అందుబాటులోకి తీసుకురావటానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ రవీంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, సామాజిక కార్యకర్త నారాయణరెడ్డి, వీరారెడ్డి, రంగయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌ను కలిసిన పొదిలి ఏఎంసి చైర్మన్



పొదిలి, మేజర్‌న్యూస్: గుంటూరులోని వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ విజయ సునీతను సోమవారం ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా మర్యాదపూర్వకంగా కలిశారు. పొదిలిలో మార్కెట్ యార్డు కార్యాలయం లేకపోవడంతో మంత్రి దృష్టికి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారన్నారు. పొదిలి నుండి రెండు సమస్యలపై ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన రైతు సదస్సులో పొలంలో లింకు రోడ్లు కావాలని అర్జీలు ఇచ్చిన సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి లింక్ రోడ్లకు దరఖాస్తు చేసుకోమని అవి తాను పూర్తి చేస్తానని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు.

## పెంచికలపాడు వద్ద రోడ్డు ప్రమాదం

### ట్యాంకర్ డ్రైవర్ సజీవ దహనం




బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పెంచికలపాడు సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ ఒకటి ట్యాంకర్‌ను వేగంగా వచ్చి ఢీకొనడంతో రెండు వాహనాలు మంటలు అంటుకుని భారీ అగ్నికీలల్లో చిక్కుకున్నాయి. దుర్ఘటన సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. అయితే ట్యాంకర్‌లో మంటలు తీవ్రంగా చెలరేగడంతో డ్రైవర్ బయటపడే అవకాశం లేకుండా సజీవదహనమయ్యారు. ఘటనను చూసిన ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. భారీ అగ్నిప్రమాదంతో రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. మృతుడి వివరాలు గుర్తించే పనులు కొనసాగుతున్నాయి. అధికారుల సూచన మేరకు ట్యాంకర్‌లోని మిగిలిన ప్రమాదకర ద్రవాన్ని జాగ్రత్తగా తొలగించే చర్యలు చేపట్టారు.

## బస్సు రాక విద్యార్థులు అవస్థలు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో స్కూల్ బస్సు టయానికి రాక పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు బేస్తవారిపేట గర్ల్స్ హై స్కూల్ దగ్గర స్కూలు వదిలి నాలుగు గంటలు ఐతున్న కూడా ఇంకా రాని బస్సు పట్టించుకోని ప్రభుత్వం దీనివలన పిల్లలు ఎంతమంది తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎవరు పట్టించుకోవడం లేదు స్కూల్ పిల్లలకి టయానికి బస్సు స్కూల్ దగ్గరే నిర్వహించాలి, గవర్నమెంట్ దాన్ని పాస్ చేయాలి బస్టాండ్లో బస్సు షెల్టర్ కూడా లేకుండా పిల్లలు చాలా తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీన్ని గమనించి ప్రభుత్వం స్కూల్ ప్రిన్సిపాల్ వాళ్ళు, నాయకులు, అధికారులు వాళ్లకు ప్రత్యేక బస్సు ఏర్పాటు, చేసి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు ధర్నా నిర్వహించారు.

## రౌడీషీటర్స్‌కు కౌన్సిలింగ్



కొండేపి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా యస్‌పి ఆదేశాల మేరకు కనిగిరి యస్‌డిపిఓ ఆధ్వర్యంలో కొండపి సర్కిల్ పరిధిలో ఉన్న కొండపి, పొన్నలూరు, మర్రిపూడి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న రౌడీ షీటర్స్‌కి సోమవారం కొండపి పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్స్ ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, ఎటువంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండపి, మర్రిపూడి, పొన్నలూరు యస్‌ఐలు ప్రేమ్ కుమార్, రమేష్ బాబు, అనూక్‌లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఆనందబాబు



చుందూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి చుందూరు మండ లానికి చెందిన 11 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకున్నారు. చికిత్సల కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో చుందూరు గ్రామంకు చెందినఉయ్యూరు నాగమల్లేశ్వరి కి రూ 25,437 లు,గుమ్మడి నాగలక్ష్మి కి రూ 20,795 లు,ఏటుకూరి జయనందం కు రూ 7,776 లు,మోదుకూరు గ్రామంకు చెందిన భీమవరపు బ్రహ్మారెడ్డి కి రూ 37,114 లు,తమ్మా చంద్రశేఖరరెడ్డి కి రూ 8,687 లు,పెనుగుదురపాడు గ్రామం కు చెందిన దేవరకొండ ఏడుకొండలు కు రూ 25,905 లు,వేజెండ్ల సాంబశివరావు కు రూ 62,038 లు,వలివేరు గ్రామం కు చెందిన ఆరమల్ల వీరారెడ్డి కి రూ 46, 051లు,గానేపల్లి ప్రజ్ఞశ్రీ కి రూ 37,627 లు,యడ్లపల్లి గ్రామం కు చెందినవల్లేపు కోటేశ్వరమ్మ కు 25, 541లు,అలపాడు గ్రామం కు చెందిన గోగరాజు బాలభాస్కర్ కు రూ 34,228 లు.మొత్తం రూ 3,31,199 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో మాజీ మంత్రి మరియు వేమూరు శాసన సభ్యులు ఆనంద బాబు సోమవారం అందించారు.

# రైతులకు గోనెసంచులు ఉచితంగా అందించాలి

సూర్య ప్రతినిధి బాపట్ల



ధాన్యం విక్రయించే రైతులకు గోనె సంచులు ఉచితంగా ఇవ్వాలని, గోనె సంచులు తెచ్చుకున్న వారికి అధికారులే నగదు చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందితో ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. ధాన్యం విక్రయించడానికి రైతులే స్వయంగా గోనె సంచులు తెచ్చుకుంటే ప్రభుత్వం నగదు చెల్లిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వరి పంటకు సులభతరంగా గోనె సంచులు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రైతులు స్వయంగా గోనె సంచులు తెచ్చుకుంటే ఒక్కొక్క సంచికి రూ.4.74లు చొప్పున ప్రభుత్వమే నగదు ఇస్తుందన్నారు. గోనెసంచుల గురించి రైతులు చింతించాల్సిన అవసరం లేదన్నారు. బాపట్ల జిల్లాలో ఇప్పటివరకు 2,546 మంది రైతుల నుంచి 15,605 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. 75 కేజీల పరిమాణం ఉన్న ఎనిమిది లక్షల గోనె సంచులను రైతు సేవ కేంద్రాలకు పంపామన్నారు. మరో 14.93 లక్షల గోనె సంచులు మిల్లర్ల వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులకు అవసరమైన అన్ని గోనె సంచులు జిల్లాలో ఉన్నాయని వివరించారు. 76 మిల్లులు ధాన్యం కొనుగోలులో పాల్గొంటున్నాయన్నారు. బ్యాంకు పూచికత కింద రూ.100 కోట్లు మిల్లర్లు చెల్లించాలని లక్ష్యం కాగా, ఇప్పటి వరకు రూ.43 కోట్లు ప్రభుత్వానికి చెల్లించాయన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి జమీర్ బాషా, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర విజన్ దిశగా అధికారులు పనిచేయాలి

సూర్య ప్రతినిధి బాపట్ల



స్వర్ణాంధ్ర విజన్ బాపట్ల దిశగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభి.వృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా, డివిజన్, మండలస్థాయి అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఉపాధి పనులు లక్ష్యం మేరకు వేగంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కూలీలకు ఉపాధి చూపాలని, ఉపాధి హామీ పనులలో పురోగతి ఉండాలన్నారు. పంచాయతీ కార్యాలయాల భవనాలు 10 మంజూరు కాగా తక్షణమే నిర్మించాలన్నారు. ఒక్కొక్కటి రూ.32 లక్షలతో భవనం నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందన్నారు. గోకులం షెడ్లు త్వరగా నిర్మించాలన్నారు. ఇంకుడు గుంతలు, మురికి కాల్వలు, గ్రామాలలో పూడిపోయిన చెరువులను పునర్వినియోగానికి తక్షణమే చర్యలు తీసుకో వాలన్నారు. వర్షపు నీటిని భూమిలో భద్రపరచడానికి చర్య లు తీసుకోవాలన్నారు. గడిచిన మూడేళ్లలో ఈ సంవత్సరంలో యూరియా వాడకం అధికంగా ఉన్నందున క్రయవిక్రయాలపై ఆన్ లైన్ లో నివేదిక పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, వ్యవసాయశాఖ డిడి అన్నపూర్ణ, డ్వామా పిడి విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, మార్క్ఫెడ్ జిఎం అరుణశ్రీ, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, ఇడిఎం కుమార్ రాజన్, తహసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి: జడ్జి బి.రూపశ్రీ

కనిగిరి, మేజర్‌న్యూస్: ఈనెల 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా హైకోర్టు ఉత్తర్వులు మేరకు సోమవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న న్యాయవాదులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని న్యాయ వాదులకు సూచించారు. వాది, ప్రతివాదులకు లోక్ అదాలాత్ పై అవగాహన కలిగించి ఈ జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని సివిల్, క్రిమినల్, భర ణం, బ్యాంక్ కు సంబంధించిన కేసులను పరిష్కరిం చుకో నే విధంగా లాయర్లు కృషి చేయాలని అన్నారు. కార్యక్ర మంలో కోర్టు పరిధిలోని న్యాయవాదులు పాల్గొన్నారు.

# లఘు చిత్రాన్ని క్లాప్ కొట్టి ప్రారంభించిన కమిషనర్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వి.ఆర్.క్రియే షన్స్ సమర్పణలో నిర్మించబడుచున్న "విద్య" లఘు చిత్రాన్ని బాపట్ల పట్టణ మున్సిపల్ కమీషనర్ రఘు నాథ రెడ్డి సోమవారం క్లాప్ కొట్టి ప్రారంభించారు. లఘుచిత్రం పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రఘునాథ రెడ్డి మాట్లాడుతూ అక్షరజ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుందని, సమ సమాజ నిర్మాణా నికి ఇటువంటి లఘుచిత్రాలు దోహదపడతాయని తెలిపారు. సందేశాత్మక లఘు చిత్రాలు నిర్మిస్తున్న దర్శకుడు చంద్రశేఖర్ కు అభినందనలు తెలియజే శారు. కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల పట్టణ శానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ చిత్ర సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ లఘు చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం కె. చంద్రశేఖర్ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నటీ నటులు ఆదం సఫియుల్లా, బ్రహ్మయ్య, శివశంకర్, ఏడు కొండలు, శ్రీహరి, మాస్టర్ గురు, పవన్, శ్రీను, రామ చంద్రరావు, కృష్ణ, సురేష్, పుష్ప, ఫాతిమా, యామిని, వెంకు సనాతని, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి తాలూకా ఏపి ఎన్‌జిజివో ఎన్నికలు ఏకగ్రీవం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి తాలూకా ఏపీ ఎన్ జి జి ఓ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. అధ్యక్ష కార్యదర్శులుగా కిరణ్ కుమార్ రమేష్ బాబు ఎన్నికయ్యారు. అద్దంకి పంగులూరు కొరిసపాడు మండలాల్లోని మొత్తం 902 మంది సభ్యులు ఉండగా అందులో 699 మంది మాత్రమే ఓటు హక్కు ఉంది. సోమవారం ఉదయం ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జరిగింది. ఎన్నికల అధికారిగా చీరాల ఎన్ జి జి ఓ అధ్యక్షులు శేషుబాబు అధ్యక్షత వహించారు. ఒంగోలు ఎన్ జి జి ఓ అధ్యక్ష కార్యదర్శులు శరత్ బాబు, కృష్ణారెడ్డి, ఒంగోలు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు కన్వీనర్ ప్రసాదు పర్యవేక్షించారు. మొత్తం 16 పోస్టులకు గాను 16 మంది నామినేషన్లు దాఖలు చేసారు. అన్ని నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని, పోటీలో మరెవరూ లేకపోవడంతో వెనుక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.





## విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌లో ప్రజాదర్బార్: ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ - సీవీఏపీ (పీ-4) కార్యాలయంలో ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుండి పిర్యాదులు,వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు తగ్గట్టుగా వారి వినతులను పరిశీలించి వెంటనే పరిష్కారం చూపాలని సమ్మతిత అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రాంబాబు పురపాలక సంఘ కమిషనర్ రఘునందన్ రెడ్డి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విజయ్ పిలుపు యువత భవితకు మలుపు

బాపట్ల, మేజర్‌న్యూస్: దళపతి విజయ్ కుమార్ కు బాపట్ల యువత ఘన స్వాగతం. సోమవారం విజయ్ పిలుపు యువత భవితకు మలుపు అనే నినాదంతో బాపట్లకు విచ్చేసిన విజయ్ కుమార్ ఐఏఎస్ కు బాపట్ల పట్టణంలో ఘన స్వాగతం పలికిన మోదుగుల శంకర్ రెడ్డి, సన్నీ , ఈ సందర్భంగా బాపట్ల పట్టణంలో సాయి రాం కన్వెన్షన్ హాల్‌లో బహిరంగ మీటింగ్ ఏర్పాటు చేశా రు కార్యక్రమానికి విచ్చేసి విజయ్ కుమార్ ముందుగా అం బేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందు ఉండాలని, రాజకీయంగా ఎదగా లని, స్వయం ఉపాధి కలలను నిజం చేసుకొని గెలుపు దిశగా దూసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో దళపతి విజయ్ కుమార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## దాతృత్వం చాటిన టిడిపి నాయకులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్. మండలంలోని వేముల బండ పంచాయతీ పరిధిలోని ప్రజల ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కరించి దాతృత్వం చాటుకున్నారు. టిడిపి యువ నాయకులు దిరిశల శ్రీని వాసరావు. తమ గ్రామంతో పాటు గ్రామపంచాయతీ శివారైనా రమణారెడ్డి పాలెం గ్రామంలో కూడా ప్రజలకు సమస్యలు ఉంటే పరిష్కరించి తన మంచితనాన్ని శ్రీని వాసరావు నిరూపించుకుంటున్నారు. ఆ గ్రామానికి చెం దిన కోనంకి విజయ్ శ్రీకి మగ బిడ్డకి జన్మనిచ్చారు. బిడ్డ జన్మించిన వారం రోజులకే తల్లి విజయశ్రీ మృతి చెంది ంది. విషయం తెలుసుకున్న శ్రీనివాసరావు ఆ కుటుం బాన్ని ఓదార్చే మృతురాలు తండ్రి పేతురుకు పదివేల రూ పాయలు ఆర్థిక సాయం చేశారు. శ్రీనివాసరావు సేవా నిర తిని గ్రామస్తులు తోపాటు పలువురు అభినందిస్తున్నారు.

# 'పల్స్ పోలియో' విజయవంతం చేయాలి

## ఈనెల 21, 22, 23 తేదీల్లో జిల్లావ్యాప్తంగా కార్యక్రమం - పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 21, 22, 23వ తేదీల్లో జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ప్రకాశం భవనంలోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ుగా పల్స్ పోలియోకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా. కమలశ్రీ, జిల్లా ఆరోగ్య విస్తరణ, మీడియా అధికారి బెల్లం నరసింహ రావు, సరోజినీ, డి.శ్రీనివాసరావు, శ్రేదేవి, పలువురు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

**పల్స్ పోలియో షెడ్యూల్ :**

1.పల్స్ పోలియో కార్యక్రమం డిసెంబర్ 21వ తేది ఆదివారం జరుగుతుంది. అలాగే 22, 23వ తేదీల్లో గృహ సందర్శనాల ద్వారా పల్స్ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.

2.పల్స్ పోలియో చుక్కలు అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గరనుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు అందరికి పోలియో చుక్కలు వేయించాలి

3.జిల్లాలో ప్రతి ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ప్రతి వార్డ్, గ్రామముల యందు ఆరోగ్య సిబ్బంది, ఉపాద్యాయులు, అంగన్వాడి సిబ్బంది, వాలెంటీర్స్ ద్వారా పోలియో చుక్కలు అందించాలి

4.ఇండియాను పోలియో రహిత దేశంగా గుర్తించారని, కానీ ప్రక్కనున్న పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లాంటి ఇతర దేశాలలో పోలియో కేసులు ఉన్నందు వలన ముందు జాగ్రత్తగా నేషనల్ ఇమ్మ్యునైజేషన్ డేలో బాగంగా పల్స్‌పోలియో కార్యక్రమాన్ని చేపట్టారు

5.ఈ పల్స్ పోలియో కార్యక్రమం 1995వ సవత్సరం నుండి నిర్వహిస్తున్నారు

6.ఈ పల్స్ పోలియో చుక్కలు రైల్వే స్టేషన్‌ల యందు, బస్ స్టాండ్‌ల యందు, సంచార జాతులు ఆవాసాల యందు, ఇటుక బట్టీల యందు, బిల్డింగ్లు కట్టే ప్రదేశాలయందు పల్స్ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.

7.ఈ పల్స్ పోలియో చుక్కల వల్ల పోలియో వ్యాదిని నిర్మూలించాలని ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలు వేయాలని ప్రతి చోట పోలియో వాక్సిన్ అందరికి అందుబాటులో ఉంటుందని తెలిపారు.

8.ప్రతిసారి రొండు చుక్కలు పోలియో ఫ్రీ నిరంతరముగా విజయం సాధించాలని తెలిపారు.

9.భారత దేశం పోలియో రహిత దేశం కానీ కొన్ని దేశాలలో పోలియో ఇప్పటికి ఉంది మరియు మల్లి తిరిగి రావచ్చు, మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దని పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వండి అని పోలియో ఫ్రీ విజయం సాదించడంలో దేశానికి తోడ్పడండి అని తెలిపారు.

10.జిల్లాలో అన్ని ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు పట్టణ ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలలో పోలియో దినం జరుగుతుందని ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలియో రహిత దేశం గాను, రాష్టం గాను, జిల్లా గాను మరియు గ్రామం గాను ఉండాలని తెలిపారు.

11.ఇంటెన్సిఫైడ్ పల్స్ పోలియో ఇమ్మ్యునైజెషణ్ కార్యక్రమము డిసెంబర్ 21వ తేది 2025వ సంవత్సరం జరుగుతుంది. ఈపల్స్ పోలియో సమాచారం ఈ క్రింది టేబుల్ నందు ఇవ్వడం జరిగింది.



## ప్రజల ఫిర్యాదులకు సత్వర పరిష్కారం: ఎస్పీ

### జిల్లా పోలీసు 'మీకోసం'కు 119 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలోని ఫిర్యాదులపై విచారణ చేపట్టి సత్వర పరిష్కారం అందించుటయే లక్ష్య మని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన మీకోసంలో 119ఫిర్యాదులు అందాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి లిఖితపూర్వక అర్జీలతో వారి సమస్యలను ధైర్యంగా ఎస్పీ, పోలీస్ అధికారులకు విన్నవించారు. పోలీసులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను తెలుసుకుని, వాటిని చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. మీకోసం ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో ఫిర్యాదులు పరిష్కారించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి. రమణకుమార్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, దర్శి సీఐ వై.రామారావు, మార్కాపురం సీఐ సుబ్బారావు, కొండెపి సీఐ సోమశేఖర్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎదురాళ్లపాడులో టిడిపి నాయకుల సంబరాలు

### సీఎం, ఎమ్మెల్యే కందుల చిత్రపటానికి పాలాభిషేకం



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : మార్కాపురం జిల్లాగా ప్రకటించడం పట్ల ఎదురాళ్లపాడు గ్రామంలో టిడిపి నాయకులు సోమవారం రాత్రి సంబరాలు నిర్వహించారు. జిల్లా ఏర్పాటు చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ని నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి మండల కన్వీనర్ మూర బోయిన బాబురావు మాట్లాడుతూ వెనుక కబడిన ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయటం ఈ ప్రాంత వాసులకు వరమని, నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జిల్లా ఏర్పాటు ఆమోదించటం హర్షణీయమని సీఎం, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలను కొనియాడాతూ జై కొట్టారు. గ్రామంలోని నాయకులు కార్యకర్తలు సీఎం, ఎమ్మెల్యే కందుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ హర్షద్వానాలతో కేరింతలు కొడుతూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, మాజీ మండల టిడిపి కన్వీనర్ తాతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, రేగడిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు కనకం నరసింహారావు, తెలుగు యువత నియోజకవర్గ నాయకులు మువ్వా కాటం రాజు, నాయకులు జవ్వాజి భాషాపతి నాయుడు,వి శ్రీకాంత్ రెడ్డి, పి ఎల్లయ్య,ఏ రోశయ్య, గురవయ్య, జరామ్, కాశీ రావు, ఆవలయ్య, శ్రీనివాసరెడ్డి, ఎర్రయ్య,బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాతల చేయూత అభినందనీయం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: పాఠశాల అభివృద్ధి విద్యాభివృద్ధికి దాతలు చేయూత అభినందనీయమని పలువురు అన్నారు. మండలంలోని డిజిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల విశ్రాంతిగదిని గ్రామానికి చెందిన స్వర్గీయ గోదాసు లింగయ్య ఆది లక్ష్మమ్మల జ్ఞాపకార్థం అల్లుడు కూతురు బిరె వెంకటసుబ్బయ్య రత్తమ్మ దంపతులు నిర్మించగా ఉపాధ్యాయులు ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో గ్రామస్థులు భాగస్వాములు కావడం అభినందనీయమని అదేవిధంగా ఆర్థికంగా స్థిరపడిన ప్రతిఒక్కరు విద్యాభివృద్ధికి సహకారం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.యం.రసూల్, జి.వెంకటేశ్వర్లు, సీఆర్పీ గోదాసు రమణయ్య, పియంసి చైర్మన్ జి.పద్మ, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## క్విస్‌లో 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025

# గ్రాండ్ ఫినాలే ప్రారంభం

### 12 రాష్ట్రాల నుంచి వచ్చిన 18 టీమ్‌లు





ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) జాతీయ స్థాయిలో నిర్వహి స్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. 12 రాష్ట్రాల నుంచి 126 మంది ఈ హ్యాకథాన్‌లో పాల్గొంటున్నారని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి తెలియ జేశారు. దేశవ్యాప్తంగా 60నోడల్ సెంటర్లు ఉండగా అందులో క్విస్ ఒకటిగా ఎంపికైంది. క్విస్ కళాశాల మూడోసారి ఈ హ్యాకథాన్‌కి ఆతిథ్యం ఇస్తుంది. ఈ సంద ర్భంగా స్థానిక కళాశాలలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. నెల్లూరు విక్రమ్ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి హ్యాకథాన్‌లు నిర్వహించడం ఎంతో ఉపయోగకరం అని అన్నారు. ఉద్యోగాలు వెతుక్కునే పరిస్థితి కాకుండా, ఉద్యోగాలు ఇచ్చే స్థితికి విద్యార్థులు వెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఇలాంటి హ్యాకథాన్‌లు నిర్వహించడం వల్ల భారతదేశం కూడా ఎంతగానో ముందుకు వెళ్తుందని అభిప్రాయపడ్డారు. అనంతరం ఏఐసీటీఈ ఛైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారామ్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ని వర్చువల్ గా ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఏఐసీటీఈ నోడల్ సెంటర్ ఇంఛార్జ్ డాక్టర్ శృతి భార్గవ ఛౌబే, టీసీఎస్ సీనియర్ కన్సల్టెంట్ ప్రతాప్ కొల్లా పర్యవేక్షించారు.

**12 రాష్ట్రాల నుంచి 126 మంది పోటీదారులు**

స్టార్మ్ ఇండియా హ్యాకథాన్ 2025 గ్రాండ్ ఫినాలెలో క్విస్ నోడల్ సెంటర్‌కి నాలుగు ప్రాబ్లమ్ స్టేట్ మెంట్స్ ఇచ్చినట్లు కన్వీనర్ డాక్టర్ డి. బుజ్జిబాబు తెలియజేశారు. ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్, మెడ్, హెల్త్, బయోటెక్, స్టూడెంట్ ఇన్నోవేషన్ ఆన్ మిస్ లీనియస్, ఎనర్జీ రెన్యూవల్ అండ్ కన్జర్వేటివ్ సిస్టమ్, సస్టైనబులిటి అంశాలపై 126మంది పోటీ పడుతున్నట్లు తెలియజేశారు. 12 రాష్ట్రాల విద్యార్థులకు క్విస్ కళాశాల ఆతిథ్యం ఇచ్చినట్లు చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, వివిధ విభాగాల డీన్‌లు, హెచ్ వోడీలు, డైరెక్టర్లు పాల్గొన్నారు.



## నిర్ణీత గడువులో అర్జీలను పరిష్కరించాలి

### 'మీకోసం'లో జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, కుమార్, జాన్సన్, కళావతి, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలన్నారు. ఈరోజు నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో 352 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ ప్రతులు మేరుగకి అందజేత



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చంద్రబాబు ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడంపై వ్యతిరేకంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నిప్పట్లపాడు గ్రామపంచాయతీ అయ్యప్పరాజుపాలెంలో వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో 300 సంతకాలు సేకరణ చేసి ఆ ప్రతులను సంతనూతలపాడు నియోజకవర్గ కార్యాలయం మద్దిపాడులో సంతనూతలపాడు నియోజకవర్గ ఇంచార్జి మేరుగ నాగార్జున కి మండలపార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లుతో పాటు గ్రామ నాయకులు మండల ఉపాధ్యాక్షుడు చీదర్ల శేషు, యోగయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు హరిబాబు తదితరులు పాల్గొన్నారు

## 14న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈ నెల 14వ తేది చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతుందని, కావున సమావేశానికి జడ్పిటిసిలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు తదితరులు హాజరు కావాలని, మండల స్థాయి అధికారులందరూ వారి వారి ప్రగతి నివేదికలతో సర్వసభ్య సమావేశానికి హాజరు కావాల్సి ఉంటుందని ఎంపీడీవో కే రాఘవేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శిక్షణ

సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మూడు నుండి 5వ తరగతి లోపు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం సంతమాగులూరు ఎంపీపీ కాలనీ పాఠశాలలో స్పెల్ బి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ లు వి కోటేశ్వరరావు డి దినేష్ కుమార్లు తెలిపారు ఆంగ్లము లెక్కలు పరిశాల విజ్ఞానము పాఠ్యాంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి పై తరగతులలో వారికి ఉపయోగకరంగా ఈ శిక్షణ ఉంటుందని వారు తెలిపారు.

# అర్హులందరికి ఇళ్ల స్థలాలు

### ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో జేసి గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను పెండింగ్‌లో లేకుండా ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేయడంతో పాటు ఇంటి పట్టాల రీవెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, తహసిల్దార్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్ధర్లతో సమావేశమై హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పిజిఆర్ఎస్‌లో రెవెన్యూ అంశాలపై వచ్చిన దరఖాస్తుల పెండెన్సి, ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ, రీ సర్వే పురోగతి, కౌలు, మ్యుటేషన్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్‌పై తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్, తహసిల్దార్లను ఆదేశించారు. జిల్లాల్లో పిజిఆర్ఎస్‌లో రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా దరఖాస్తులను, సమస్యలను పెండింగ్‌లో లేకుండా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో మార్కాపురం ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామి రెడ్డి,ఎస్‌డిసి మాధురి, డిఎస్‌ఓ పద్మశ్రీ, తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి రెవెన్యు డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ వద్ద కబాడీపాలెం దళితుల ఆందోళన

### – నళినీ అనుమానాస్పద మృతిని ఎస్సీ ఎస్టీ యాక్ట్ బలవన్మరణం కేసుగా నమోదు –



ఒంగోలు, మేజర్‌న్యూస్: దళితుల ఆందోళన, దళిత నేతల హెచ్చరికల నేపథ్యంలో ఒంగోలు టూ టౌన్ పోలీసులు దళిత యువతి మైలారి నళినీ అనుమానాస్పద మృతిని క్రైమ్ నెంబర్ 166/25 ఎస్సీ ఎస్టీ యాక్ట్, బలవన్మరణం కేసుగా నమోదు చేశారు. ఆదివారం మరణించిన మైలారి నళినీ మృతదేహం వద్ద లభించిన సూసైడ్ నోటు ఇతర ఆధారాలను తీసుకువెళ్లిన పోలీసులు కేసు మాత్రం నమోదు చేయలేదు. సోమవారం నళినీ మృతదేహానికి పోస్టుమార్టం, శవ పంచనామా జరిపే క్రమంలో పోలీసులు నళినీ మరణాన్ని అనుమానాస్పద మృతిగా బీఎన్ఎస్ 194గా తొలుత కేసు నమోదు చేశారు. దీంతో దళిత నేతలు నీలం నాగేంద్రరావు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణించిన వ్యక్తి ఎస్సీ మాల కులస్తురాలని, ఆమె బలవన్మరణానికి కారణమైన వ్యక్తి బీసీ కులస్తుడని సూసైడ్ నోట్ రూపంలో స్పష్టమైన సాక్ష్యం ఉన్నప్పటికీ, పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు ఎలా నమోదు చేస్తారని నాగేంద్ర మండిపడ్డారు. దళిత సంఘాల జాతీయ ఐక్యవేదిక నాయకుడు డాక్టర్ చప్పిడి వెంగళరావు, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య తదితరులు పోలీసుల నిర్లక్ష్యాన్ని ఎండ కట్టారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు నళినీ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్ళాలని వెంగళరావు డిమాండ్ చేశారు. దీంతో ఒంగోలు టూ టౌన్ పోలీసులు మైలారి నళినీ మరణాన్ని తొలుత అనుమానాస్పద మృతిగా నమోదు చేసినప్పటికీ, తరువాత సెక్షన్ ఆల్టర్ చేశారు. క్రైమ్ నెంబర్ 166/2025 బీఎన్ఎస్ సెక్షన్లు 108, ఎస్సీ ఎస్టీ యాక్ట్ సెక్షన్ 3(2)5 వేశారు. టూ టౌన్ సీఐ మేడా శ్రీనివాస్ రావు ఆల్టర్ ఎఫ్ఐఆర్ కాపీని కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తున్న నళినీ కుటుంబ సభ్యులు, దళిత నాయకులు, కబాడీ పాలెం వాసులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కట్ట సుధాకర్, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ కుమార్, ముప్పవరపు గోపి, కేవీపీఎస్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లి జాతీయ రహదారిపై వరుస ప్రమాదాలు

### నెల రోజుల వ్యవధిలో పదికి పైగా ప్రమాదాలు - అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం





చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: చెరుకుపల్లి మండల కేంద్రంలో నేషనల్ హైవే 216పై ప్రమాదాలు పెరగడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన నెల రోజుల్లో పదికి పైగా రోడ్డు ప్రమాదాలు జరిగాయని, ఏడాదిగా లెక్కలేనన్ని ఘటనలు చోటు చేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమేనని ఆరోపిస్తున్నారు. ఖాదర్‌ఖాన్ సెంటర్ నుంచి ఆరేపల్లి అడ్డరోడ్డు వరకు ఉన్న దాదాపు రెండు కిలోమీటర్ల మేర హైవేపై వ్యాపారస్తులు దుకాణాలు ఏర్పాటు చేయడం, కొను గోలుదారులు రోడ్డుపై వాహనాలు పార్కు చేయడంతో జాతీయ రహదారి సింగిల్ రోడ్డుగా మారిపో తుందని, ఫలితంగా హైవేపై ప్రమాదాలకు దారితీస్తోందని, అలాగే అంబేద్కర్ సెంటర్ వద్ద తెనాలి ఆర్టీసీ బస్సులు ప్రమాద కరంగా యూ టర్న్ తీసుకోవడం, వాహనదారులు ఇష్టానుసారం నడపడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం చెరుకుపల్లి ప్రింట్ మీడియా తరపున మండల తహసీల్దార్ సిహెచ్ పద్మావతికి వినతిపత్రం అందజేశారు.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక ప్రణాళిక

సూర్య ప్రతినిధి బాపట్ల

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా తగ్గించేందుకు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. దీనిలో భాగంగా, బాపట్ల జిల్లాలోని ప్రధాన రహదారుల పరిధిలో ఉన్న 19 పోలీస్ స్టేషన్లను గుర్తించి, ఆ ప్రాంతాల్లో ప్రమాదాల నియంత్రణ కోసం తొమ్మిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వారికి సిసిఎస్ పి.జగదీష్ నాయక్, ఎస్బి 2 ఇన్స్పెక్టర్ ఎం రాంబాబు లతో సోమవారం డిపిఓలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో మూడు జాతీయ రహదారులు వెళుతున్నాయని, రాబోయే రోజులలో మరో రహదారి అందుబాటులోకి రానుందని, జిల్లాలో జరిగే ఎక్కువ



రోడ్డు ప్రమాదాలు జాతీయ రహదారులలోనే నమోదవుతున్నాయని తెలిపారు. ఈ ప్రమాదాలను తగ్గించడంలో భాగంగా తొమ్మిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, ప్రతి బృందంలో ఇద్దరు పోలీసులు, ఇద్దరు నేషనల్ హైవే సిబ్బంది, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నుండి వాలంటీర్లను ఎంపిక చేసినట్లు చెప్పారు. వీరందరికీ డిపిఓలో శిక్షణ ఇచ్చి, రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటం, ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకుని బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం, హెల్మెట్%-%సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించడం, హైవే ప్రాంతాల్లో ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు. ప్రతి బృందానికి రేడియం జాకెట్లు, ఎలక్ట్రిక్ బాటన్‌లు, టార్చ్ లైట్లు, కోన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ బృందాలన్నింటినీ ఎస్‌బి-2 ఇన్స్పెక్టర్, సిసిఎస్-డీఎస్పీ పర్యవేక్షిస్తారని చెప్పారు.



## నారాయణ స్కూల్‌లో డెల్టా జోన్ స్పోర్ట్స్ మీట్

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు డెల్టా జోన్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా సోమవారం జరిగిన ఆటలలో డెల్టా జోన్ ఐదు బ్రాంచ్లు బాపట్ల పొన్నూరు తెనాలి వన్ తెనాలి టు రేపల్లెలలో మన బాపట్ల బ్రాంచ్ విద్యార్థినీ, విద్యార్థులు రన్నింగ్ చెస్ వాలీబాల్ త్రో బాల్ షాట్ పుట్ నందు నిష్పాతమైన పోటీ ప్రదర్శించి విజయవంతంగా ట్రోఫీని, 120 మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గెలుచుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల ఏ జి ఎం వెంకటేశ్వర్లు ఆర్ ఐ రామకృష్ణ శర్మ ప్రిన్సిపాల్ బి భాగ్యరాణి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు ఈ విధంగా నారాయణ విద్యాసంస్థలు చదువు కాకుండా ఆటల నందు కూడా అంటే ప్రేమ కథ కలిగించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు.



## సెమీ క్రిస్టమస్ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేగేశన

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: సంగుపాలెం క్రీస్తు నిరీక్షణ ప్రార్థన మందిరము మరియు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన (శనివారం) నిర్వహించ తలపెట్టిన సెమీ క్రిస్మస్ వేడుకలకు సంబంధించిన కరపత్రములను ఈ రోజు స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేం ద్ర వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎజ్రా శాస్త్రి సౌపాటి ఈ సెమీ క్రిస్టమస్ వేడుకలకు శాసన సభ్యులుని ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఎల్ వెంకటపతి రాజు , నరస రాజు, దీనబాబు , బర్మా జాన్ బాబు, చెరుకూరి యాదయ్య మరియు నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుంటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మీనరసాపురం గ్రామానికి చెందిన గొల్లపల్లి శేషయ్య (46) ఇటీవల గుండెపోటుతో చెన్నైలోని వైద్యశాలలో మరణించారు. ఆయన సతీమణి గొల్లపల్లి ఎలిశమ్మ రోజువారి కూలీగా జీవనం సాగిస్తున్నారు. శేషయ్య హఠాన్మరణం నేపథ్యంలో బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు విఎన్ఆర్ మైన్స్ అండ్ మినరల్స్ అధినేత వడ్లమూడి నాగేంద్ర బాబు ఆర్థిక సహాయం అందించారు. వడ్లమూడి నాగేంద్రబాబు తరపున రూ.50,000 నగదును వడ్లమూడి ప్రతినిధి మన్నెం వెంకటస్వామి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి సోమవారం ఎలిశమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసాపురం టిడిపి నాయకులు మద్దిశెట్టి రవిశంకర్, మోపాడు టిడిపి గ్రామ అధ్యక్షుడు మోరుబోయిన గిద్దయ్య యాదవ్, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, విఎన్ఆర్ మేనేజర్లు సయ్యద్ బాబు, ఈర్ల ఏడుకొండలు, మోపాడు టిడిపి నాయకులు యరశింగు రాయుడు తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి విస్తృత స్థాయి సమావేశంలో కదిరి

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రవేట్ పరం చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరశీలకులు కదిరి బాబురావు అన్నారు. సోమవారం ఒంగోలులోని వైసీపీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా విస్తృత స్థాయి సమావేశం రిజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యాకళాశాలను ప్రవేట్ పరం చేయడంపై నియోజకవర్గాలలో జరిగిన కోటి సంతకాల సేకరణ పత్రాలను 10న జిల్లా కేంద్రాలకు పంపాలని, 15న జిల్లా కేంద్రం నుండి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో పార్టీ బలోపేతంపై చర్చించారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, నియోజకవర్గ ఇంచార్జులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అపార్ ఐడీలు అందజేత

చిన్నగంజాం మేజర్‌న్యూస్ : పాఠశాల విద్యార్థుల విద్యాపురోగతిని సమగ్రంగా ట్రాక్ చేయడంతో పాటు అభ్యసనలో మరింత సమర్థవంతంగా మారేందుకు ప్రభుత్వం అందించిన అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీలను సోమవారం చిన్నగంజాం జెడ్పీ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. విద్యార్థుల పూర్తిసమాచారంతో కూడిన ఐడికార్డులు అందించడం ద్వారా చదువు ప్రయాణం శాశ్వత రికార్డ్‌గా నిలుస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శ్రీలక్ష్మి, నరసింహారావు, సుబ్బారావు, విజయలక్ష్మి, జ్యోతి, కుమార్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లతో వాహనదారులకు ఇబ్బంది



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం ప్రధాన రహదారుల్లో ఇటీవల చేసిన తుఫాన్ పేట సీసీ రోడ్ల మరమ్మత్తులు, ప్యాచ్‌వర్క్ పనులు మండలవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ప్యాచ్ వర్క్ నిజంగా జరిగిందా? లేక స్పీడ్ బ్రేకర్లే ప్రధానంగా వేశారా? అన్న సందేహాలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. స్థానికుల మాటల్లో రహదారిలో ఏకంగా 100 మీటర్లకో స్పీడ్ బ్రేకర్ ఉన్నట్లుగా పరిస్థితి మారిందని వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరమ్మత్తుల పేరుతో ఎవరి ఇంటి ముందైతే ఉందో అక్కడే బ్రేకర్లు వేసినట్టు అనిపిస్తోందంటూ ఆరోపిస్తున్నారు. ఎత్తుగా ఉన్న బ్రేకర్ల కారణంగా ద్విచక్ర వాహనదారులు జారి పడే ప్రమాదం పెరిగిందని, వాహనాల ఇంజిన్ భాగాలు దెబ్బతింటున్నాయని వాపోతున్నారు. ప్రత్యేకంగా ఎస్‌బీఐ లైన్ రోడ్ పరిస్థితిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ప్యాచ్ వర్క్ పేరుకే కానీ ఇక్కడ మాత్రం వరుసగా బ్రేకర్లు మాత్రమే కనిపిస్తున్నాయి. అసలు మరమ్మత్తులు జరిగాయా? లేక కాంట్రాక్టర్లు బ్రేకర్లకే ప్రాధాన్యం ఇచ్చారా?" అని ప్రశ్నిస్తున్నారు.ప్రజలు అధికారులు తక్షణం స్పందించాలని కోరుతున్నారు. రోడ్డు పనులపై క్వాలిటీ చెక్, టెస్టింగ్ నిర్వహించి నివేదిక విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే అధికంగా వేసిన స్పీడ్ బ్రేకర్లను తొలగించి రహదారులను ప్రయాణానికి అనుకూలంగా మార్చాల్సిందిగా పంచాయతీ, సంబంధిత ఇంజినీరింగ్ శాఖలను కోరుతున్నారు.



## ప్రజలకు స్వచ్ఛమైన నీరందించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు స్వచ్ఛమైన అందించాలని ప్రభుత్వం శ్రీకారం చేపట్టిందని ఆర్డబ్ల్యుఎస్ ఏఈ జాన్ పాన్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పైడిపాడు, అక్కచె రువు పాలెం, నందనవనం, చింతలపాలెం గ్రామాలలో జల సురక్ష మాసం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలను పిలిపించి ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ చుట్టుప క్కల ఉన్న ప్రదేశాలను క్లీన్ చేసి అలాగే ట్యాంకును శుభ్రపరిచి కోఆర్డినేషన్ చేసే విధముగా వారికి అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ఈయన తోపాటు ఇంచార్జ్ డిఈ కె.శ్రీనివాసులు, పంచాయతీ సర్పంచ్లు పాల్గొన్నారు.



## ఇరుముడిలో టిడిపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామపంచాయతీ యువకులు అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకున్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ యువనాయకులు మర్రిబోయిన చంద్రశేఖర్ యాదవ్, ఉయ్యాలవాడ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి విజయరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాధిత కుంటుంబానికి ఆర్థిక సాయం



పామూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని దక్షిణ బొట్లగూడూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త దొడ్డోజి బ్రహ్మయ్య (52) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన అంత్యక్రియల్లో రాష్ట్ర టీడీపీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి మృతదేహానికి నివాళు లర్పించారు. కుటుంబాన్ని పరామర్శించిన అడుసుమల్లి, అంత్యక్రియల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం తమ బాధ్యత అని బ్రహ్మయ్య కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయాన్ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు కుటుంబ పరిస్థితిని పార్టీ నాయకత్వం చూసుకుంటుందని అడుసుమల్లి పేర్కొన్నారు. బూత్ ఇం చార్జి కోటపాటి గోపాల్, ఆవులూరి మురళి శ్రీని వాసరావు, వడ్లమూడి ఈశ్వరమ్మ, చందలూరి తిరిపాలు పాల్గొని బ్రహ్మయ్యకు నివాళులర్పించారు.

## 'మీకోసం'కు రెండు అర్జీలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమానికి ఆన్లైన్ సబ్ డివిజన్ నిమిత్తం రెండు అర్జీలు దాఖలైనట్టు తాహసిల్దార్ ఎస్. ఎల్. నారాయణ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీ వో డి.సురేష్ బాబు, ఎంఈఓ.డి వెంకా రెడ్డి, సంతనూతలపాడు సెక్షన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి మండల హౌసింగ్ ఏఈ ఎన్.మణి ప్రసాద్, మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, ఏఈఓ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సే నాకు ముఖ్యం

## ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం: ఎమ్మెల్యే జనార్ధన్

### టిడిపి కార్యాలయంలో 'ప్రజాదర్బార్'లో అర్జీలు స్వీకరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నియోజకవర్గం లోని ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. సోమవారం ఒంగోలు పార్టీ కార్యాలయంలో 'ప్రజాదర్బార్'ను నిర్వహించారు. ప్రజల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను క్షుణ్ణంగా తీసుకున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యేకి తెలియజేశారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రుణాల మంజూరు, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, గ్రామాభివృద్ధికి సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులపై వచ్చిన విజ్ఞప్తులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి వెంటనే స్పందించారు. సంబంధిత



అధికారులను పిలిచి ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేసి, ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

## గ్రామీణ మహిళలకు ఆర్థిక అక్షరాస్యత పెంపు చర్యలేవి: ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రామీణ మహిళలకు ఆర్థిక అక్షరాస్యత పెంపుకు చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ మహిళల ఆర్థిక అక్షరాస్యత పెంపుదలకు పెట్టిన నివేశన్ దీదీ కార్యక్రమ లక్ష్యాలు, అవగాహన, శిక్షణ కార్యక్రమాలు, ప్రైవేటు సంస్థల సహకారం, సాధించిన ప్రగతి, భవిష్యత్ ప్రణాళిక గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ శాఖ మంత్రి హర్ష్ మల్హోత్రా వివరణ ఇచ్చారు. దేశంలో గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల మహిళలకు ఆర్థిక నిర్ణయాలు, మోసాల నివారణ, డిజిటల్ బ్యాంకింగ్, పొదుపు, పెట్టుబడులపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా నివేశన్ దీదీ-దశ కార్యక్రమాన్ని ప్రభుత్వం 7-4-2025 తేదీన ప్రవేశ పెట్టిందని



తెలిపారు. ఈ కార్యక్రమం క్రింద మహిళల కోసం మహిళలే నిర్వహిస్తారని, అంగన్వాడి సెంటర్లు, స్వయం సహాయక బృందాల సెంటర్లు, పంచాయితీలు, మహిళా మండళ్లలో అవగాహన, శిక్షణ కార్యక్రమాలు, క్యాంపులు నిర్వహించబడుచున్నాయని తెలిపారు. 40,000 మంది పోస్టల్ మహిళా కార్మికులకు ఆర్థిక ఉపాధ్యాయ శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం క్రింద దేశం మొత్తంలో మొదటి దశలో 2022-23 లో 18, 2023-24 లో 1,092 మరియు రెండవ దశలో 2025-26 (9/2025 వరకు) 782 అవగాహన కార్యక్రమాలు జరుగగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2023-24 లో 50, 2025-26 (9/2025 వరకు) 113 జరిగాయని తెలిపారు. దేశం మొత్తంలో రెండు దశలలో 1892 క్యాంపులు జరుగగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 163 జరిగాయని కేంద్రమంత్రి తెలియజేశారు.










# సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు

**మొదటి పేజీ తరువాయి** రూపొందించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

### నిరంతర కృషితోనే ఉత్తమ ఫలితాలు: కలెక్టర్

కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న పురోగతిని ఉన్నత స్థాయి నుంచి నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ఈ విజయం లభించిందన్నారు. ఇలాంటి అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సమ్మిళితం చేస్తూ ప్రతి రెవిన్యూ డివిజన్లోనూ ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేస్తున్నామన్నారు.

### ఎల్లప్పుడూ గుర్తింపు: ఎమ్మెల్యే జనార్ధన్

ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తమ పనితీరుకు ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుంది అని చెప్పారు. అందుకే మండల స్థాయిలో కాకుండా జిల్లా స్థాయిలో ఈ అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు. విజేతలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.

### అధికారుల పనితీరు భేష్: ఎరిక్షన్ బాబు

ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలను కల్పించడంతో పాటు మౌలిక వసతులు అందుబాటులోకి తేవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అదే స్ఫూర్తితో అధికారులు, సిబ్బంది కూడా పనిచేయటం ద్వారా ఎర్రగొండపాలెం మండలానికి ఈ గుర్తింపు లభించింది అన్నారు.

### అధికార, సిబ్బందికి ఘన సన్మానం

ఆయా విభాగాలలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా పర్యవేక్షించిన జిల్లాస్థాయి అధికారులను మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే ఈ సందర్భంగా సత్కరించారు. ముందుగా ఆయా శాఖల వారీగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వీరు సందర్శించి, 'సంపూర్ణత అభియాన్' కార్యక్రమాన్ని తెలియజేసేలా ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింటు వద్ద ఫోటోలు దిగారు.

### యాస్పిరేషనల్ బ్లాక్ అంటే...

దేశంలో వెనుకబడిన మండలాలను (బ్లాక్స్), జిల్లాలను గుర్తించి వాటిని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు యాస్పిరేషనల్ బ్లాక్స్, యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. వివిధ శాఖలు సమన్వయంతో పని చేసి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసేలా కొన్ని ప్రత్యేక ఇండికేటర్స్ ను నిర్దేశించింది. వీటి ఆధారంగా సాధించిన పురోగతిని పరిశీలించి వాటికి ర్యాంకులను కేటాయిస్తుంది.

### రాష్ట్రంలోనే ఫస్ట్

ఈ విధంగా రాష్ట్రంలో 15 మండలాలను (బ్లాక్స్) కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. వాటిలో ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండపాలెం మండలం కూడా ఉంది. ఈ మండలంలో 2023 ఏప్రిల్ ఒకటి నుంచి యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ (ఏ.బీ.పీ) ప్రారంభమైంది. ఈ బ్లాక్‌లోని ప్రజల ఆరోగ్య స్థితిగతులు, ముఖ్యంగా చిన్నారులు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ, భూసార పరీక్షలు నిర్వహించి సాయిల్ హెల్త్‌కార్డులు జారీ చేయడం, స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు లభిస్తున్న రివాల్వింగ్ ఫండ్ వంటి ఇండికేటర్స్‌ను ప్రామాణికంగా నిర్ధారించింది. ఈ విభాగాలలో అద్భుతమైన పురోగతి సాధించడం ద్వారా రాష్ట్రంలో, కేంద్రస్థాయిలోనూ ఎర్రగొండపాలెం బ్లాక్‌కు ప్రత్యేక గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం బంగారు పతకాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో సిపిఓ సుధా కర్‌రెడ్డి, డిఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, డిఆర్‌డిఏ పిడి నారాయణ, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సువర్ణ, ఎర్రగొండపాలెం ఎంపీడీవో (యాస్పిరేషనల్ బ్లాక్ నోడల్ ఆఫీసర్) శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. మండల స్థాయి సిబ్బంది, అతిథులు, ఉన్నతాధికారులతో గ్రూపుఫోటో దిగారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# ఒంగోలుకు త్వరలో బీచ్‌రోడ్డు, ఎయిర్‌పోర్టు

**మొదటి పేజీ తరువాయి** భాగంగా 11 మార్చి 2026 వరకు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. అంతే కాకుండా ఇదే చిట్ట చివరి అవకాశమని, మళ్ళీ భవిష్యత్తులో ఇలాంటి అవకాశం ఉండదు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవల్సిం దిగా కోరారు. ఒంగోలు నగరంలో లైసెన్సుడ్ ఇంజినీరు ద్వారా రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. 1997 డిశంబర్ 31 ముందు కట్టిన భవనాలకు 25 శాతం రాయితీ ఉంటుంది. స్లమ్ ఏరియాలోని భవనాలకు 50 శాతం రాయితీ కల్పించబడుతుందని వివరించారు. 11 మార్చి 2026 చివరిరోజు కాబట్టి ఆ తర్వాత బిపిఎస్ చేసుకోని ఇల్లు, భవనాలు అపార్టుమెంట్, అదనపు అంతస్తులను కూల్చివేయటం జరుగు తుందని తెలిపారు. పూర్తి వివరాలకు ఒంగోలు నగరపాలకసంస్థలోని ప్లానింగ్ సెక్షన్‌లో సంప్రదించండి లేదా 08592-227766 నెంబర్‌కి ఫోను చేసి సంప్రదించాలని తెలియ జేశారు. ఎల్ఆర్ఎస్ 23.01.2026 వరకు మాత్రమే అవకాశం కల్పిం చారు. అనధికారిక లేఅవుట్లు, ల్యాండ్ కన్వర్షన్ లేని లే అవుట్లు అప్రూవల్ చేసుకోవాలని, లేకపోతే కార్పొరేషన్ నుంచి ప్లాను, నీరు, విద్యుత్తు, లోన్లు వంటి సౌకర్యాలు కల్పించరని, బ్లాక్ లిస్టులో ఉంచుతారని చెప్పారు. లేఅవుట్లు వేసే నిర్వాహకులు కూడా ఎల్ఆర్ఎస్ పథకం అప్రూవల్ పొందాలని అవకాశం ఉన్న మేరకు సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా రహదారుల విస్తరణ, విద్యుత్తు స్తంభాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఒక వైపు రహదారుల విస్తరణ చేపడుతుంటే, ఆక్రమణలు మాత్రం రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయన్నారు. బైపాస్‌లో స్ట్రీట్ ఫుడ్ ఏర్పాటు చేయబోతున్నామని, రోడ్లపై బండ్లు పెట్టనివ్వబోమని చెప్పారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దే నేపథ్యంలో ఈ మధ్యనే 5 వేలు మొక్కలు నాటామని తెలిపారు. రూ.130 కోట్లతో డ్రైనేజీల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఒంగోలులో బీచ్ రోడ్డు, ఎయిర్ పోర్టు కూడా మార్చిలోగా మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. శాయశక్తులా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. మెప్మాలో అవినీతి గురించి మాట్లాడుతూ ప్రస్తుతం విచారణ జరుగుతుందని త్వరలో నివేదక వస్తుంది, నివేదక ఆధారంగా తప్పకుండా చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాడార్ కేంద్రానికి 1.50 ఎకరాల భూమి కేటాయించాలి: కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి** అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా కేంద్రంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయడానికి 10 ఎకరాల భూమి కేటాయించాలన్నారు. ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూమి ఇందులో ఉంచాలని ఆర్‌డిఓలకు సూచించారు. గ్రామీణ ఉపాధి శిక్షణ కేంద్రానికి భూమి కేటాయించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనానికి 57.13 ఎకరాల భూమి కేటాయించినట్లు అధికారిక అనుమతికి సిసిఎల్ఏ కు నివేదించామన్నారు. జిల్లా కోర్టుకు 2.50 ఎకరాల భూమి కేటాయించగా, 10 ఎకరాలు కావాలని న్యాయ శాఖ నుంచి వినతులు వచ్చాయన్నారు. వాటిని పరిశీలించాలని, బీసీ భవనానికి రెండు ఎకరాలు, ఎస్టీ భవనానికి రెండు ఎకరాల భూమి, మెప్మా ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడానికి 2,500 చదరపు అడుగులు భూమి గుర్తించాలన్నారు. డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ కొరకు ఐదు ఎకరాలు, మార్క్‌ఫెడ్ కార్యాలయానికి 10 సెంట్లు భూమి గుర్తించాలన్నారు. 54 ప్రాంతాలలో హెల్త్ వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి భూమి గుర్తించాలన్నారు. పర్చూరులో రైతు బజార్ నిర్మాణానికి భూమి ఇవ్వాలని, వేమూరు మండలం జంపని గ్రామంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు 5 ఎకరాల భూమి గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ప్రజల ఆశయాలే తెదేపా పునాది

**మొదటి పేజీ తరువాయి** నాయకులు టిడిపి వేదిక మీద నుంచి ఎదిగి తెలంగాణలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 1982లో ప్రజల మధ్య నుంచి ఎన్టీఆర్ చేపట్టిన చైతన్య రథయాత్ర తెలుగు రాష్ట్ర చరిత్రలో మలుపు మార్చిందని ఏలూరి తెలిపారు. కాంగ్రెస్ అజేయ శక్తిగా ఉన్న కాలంలో ప్రజల్లో నమ్మకాన్ని కలిగించిందని చెప్పారు.సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతం కూలీలు, రైతులు, మహిళలు, వెనుకబడిన వర్గాల ఆశయాలను కేంద్రీకృతం చేసిన ప్రజా తాత్త్వికత అని అభివర్ణించారు.

**టిడిపిని ప్రజలు ఎందుకు ఎన్నుకుంటారంటే....**

ప్రాంతీయ ఆకాంక్షలు జాతీయ దృక్పథం ఒకే సమయంలో ప్రాంతీయ అభివృద్ధి, జాతీయ బాధ్యతను నిర్వర్తించే పార్టీ టిడిపే అని చెప్పారు. భవిష్యత్ తరాలకు దారి చూపే నాయకత్వాన్ని ఇవ్వడంలో టిడిపి ప్రత్యేకమని తెలిపారు. సమాజ సేవకు అంకితభావంతో పనిచేసే కేడర్ ఉండడం పార్టీ బలం అని పేర్కొన్నారు. కెఆర్ నారాయణన్, అబ్దుల్ కలాం, ద్రౌపది ముర్ము వంటి వ్యక్తులను రాష్ట్రపతి పదవులకు ఎన్నుకోవడంలో కూడా టిడిపి ప్రధాన భూమిక వహించిందని వివరించారు.

# సంక్రాంతి లోపు ఏఆర్‌టి సెంటర్ ఏర్పాటు



అద్దంకి, మేజర్‌న్యూస్:జనవరి 15 సంక్రాంతి పండుగ లోపు అద్దంకిలో ఏ ఆర్ టి సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఎయిడ్స్ నియంత్రణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి అంకినీడు ప్రసాద్ అన్నారు. ఆయన సోమవారం పట్టణంలోని సామాజిక ఆరోగ్య భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఉన్న హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించుట కొరకు మరియు రోజువారి వాడుకునే మందులను అందుబాటులోకి తీసుకురావాలని మంచి ఉద్దేశంతో అద్దంకిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఏ ఆర్ టి సెంటర్ ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంజూరు చేయటం జరిగిందని ఇది హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పట్టణంలో ఏ. ఆర్. టి సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు సుదూర ప్రాంతమైన ఒంగోలు కి వెళ్లి మందులు తెచ్చుకునేటువంటి ఆవశ్యకత ఉండదని చాలామంది హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు దూర ప్రయాణం కారణంగా మందులు సక్రమంగా తెచ్చుకోకుండా మధ్యలోనే నిలిపివేయడం వలన వారిలో రోగ నిరోధక శక్తి తగ్గిపోయి వారు మరణాలు పాలవుతున్నారని, అందువలన ఇక్కడ ఎఆర్టి సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ కె వాహిణి చౌదరి, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెల్ప్ టిబి పరాజెక్ డైరెక్టర్ బి.వి.సాగర్ ఎం. ఈ. ఏ నాగార్జున, బాపట్ల జిల్లా దిశా క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ ఎం. చైతన్య కుమార్, షేర్ఇండియా పిఓ ఎస్ కే అమీన్ ఐసిటిసి కౌన్సిలర్ రమేష్, ఓబుల్ రెడ్డి, హెల్ప్ టి. బి ప్రోగ్రాం మేనేజర్ డి దుర్గా సురేంద్ర లింక్ వర్కర్స్ స్కీమ్ డి ఆర్ పి స్వరూప్ కుమార్, అద్దంకి హెల్ప్ టి ఐ ఔట్ ఇచ్ వర్కర్లు పి దుర్గా భవాని, పి ఈ లు అద్దంకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య ఆరోగ్య సిబ్బంది హెల్ప్ పాల్గొన్నారు.




## అగ్ని ప్రమాదస్తులకు రెడ్ క్రాస్ ఆదరణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆరోగ్యవంతమైన సమాజానికి అందరు కృషి చేయాలని ఇనకొల్లు పోలీసు రావు అన్నా రు.అగ్ని ప్రమాదస్తులకు పులుగు సులోచన కుటుంబానికి వంట సామాగ్రి కిట్లును, బొంత సామ్యూల్ త్యాగరాజ్ సహకారంతో దుస్తులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సహాయాన్ని బాపట్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బి నారాయణ బట్టు సలహా పై అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ మందపాటి పరమానంద కుమార్, కోశాధికారి బుర్ల రాజేష్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, వై వి నారాయణ, శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు సముద్రాల రెడ్డి. చలపతి రెడ్డి పాల్గొన్నారు.



## వాహనదారులు ప్రతి ఒక్కరు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు బాపట్ల డిఎస్పి మరియు బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ ఆదేశాల ప్రకారం NH 216 రహదారిపై వాహనాలను, వాహనాల యొక్క పత్రాలను తనిఖీ చేస్తూ సరియైన పత్రాలు లేని వాహనదారులకు చలానాలు విధించారు. చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ పోలీసు సిబ్బంది, హైవే సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ వారు పాలొన్నారు.



## కొణిజేటి చేనేతపురికి కంప్యూటర్ విరాళం

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక జడ్పీహెచ్ఎస్ కొణిజేటి చేనేతపురి పాఠశాలకు బుద్ధి శంకర్‌బాబు, వారి సతీమణి ప్రియాంక, హస్తినాపురం గుడ్డంటి చంద్రశేఖర్, సతీమణి దేవి, కుమారుడు వెంకటాద్రి చౌహాన్ సంయుక్తంగా కంప్యూటర్‌ను సోమవారం బహూకరించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం ఆర్.లక్ష్మయ్యతో పాటు మోడల్ స్కూల్ హెచ్.ఎం నాగరాజు, కోన శబ్ముఖి, పి.బాబు, శ్రీనివాస్, అరుణ, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు. దాతలకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి ఎంపి నిధులు మంజూరు: తూనుగుంట్ల



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామములోని పలు అభివృద్ధి పను లకు రూ.38-00 లక్షల యం.పి. నిధులను బాపట్ల యం.పి. తెన్నేటి కృష్ణ ప్రసాద్ మంజూరు చేసినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు.సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశములో ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామములో కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ. 15-00 లక్షలు,పంచాయతీ ఆఫీసు దగ్గరలో వంతెన దగ్గర నుండి లూథర్ పాల్ ఇంటి వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణమునకు రూ. 13-00 లక్షలు, భట్టిప్రోలు మార్కెట్ వెనుక జెండా చెట్టు బజారుకు సిమెంట్ రోడ్డు రూ.6-00 లక్షలు,అల్లూరు కాల్వకట్ట మీద సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ. 4-00 లక్షలు మంజూరు చేసినట్లు సాయిబాబా అన్నారు.ఈ మేరకు సదరు పనులకు టెండర్లు పిలిచినట్లు,త్వరలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ గార్లతో త్వరలో శంఖుస్థాపన చేయించి, పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వివక్షత మానుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ పరిధిలో రైతులు పండించిన ధాన్యముకు ప్రభుత్వం ప్రకటించినా రైతులకు మద్దతు ధర లభించడం లేదని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి ని కలిసి వినతి పత్రాన్ని అందచేసారు.ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో జరుగుతున్న కొద్దిపాటి ధాన్యం కొనుగోలు సైతం నత్తనడక సాగుతున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను టెక్నికల్ అసిస్టెంట్,డివిజనల్ అసిస్టెంట్లుగా నియమించటం వలన తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ధాన్యము కొనుగోలు చేస్తూ రైతులపట్ల వివక్షత చూపుతున్నారన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధాన్యం తేమ 17% గా ఉన్నందున కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానిని 22% శాతంగా పెంచాలని,దళారుల వ్యవస్థను కూడా అధికారులు కట్టడి చేయాలని అశోక్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గాదె శివరామకృష్ణ రెడ్డి, భట్టిప్రోలు మండలం కన్వీనర్ వడమటి శ్రీనివాసరావు,పల్లికోన గ్రామ సర్పంచ్ బొల్లేదు ప్రతాప్ , ఆళ్లమూడి సర్పంచ్ పెద్దిశెట్టి రాంబాబు ,బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ సిరాజుద్దీన్ ,నాయకులు జల్లి జోషీకాంత్ గారు, జంగం వాసు గారు,మోర్ల కోటయ్య ,చిలకా రత్నబాబు, నూతక్కి జశ్వంత్ రాజ్, చిలుమూరి ప్రశాంత్ ,వడమటి శ్రీ ని వాస్(వాసు),వేల్పూరి నాగేశ్వరరావు,వంతగాని నాంచారయ్య , తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

## విత్తనాలు పంపిణీలో వ్యవసాయశాఖ అధికారి వైఫల్యం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాప్పట్ల జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర సోమవారం భీమ్ ఆర్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు కొప్పర్ల వినయ్ రాజు మాట్లాడుతూ బాపట్ల జిల్లా లో మార్కెట్లో పెరుగుతున్న నకిలీ విత్తనాల విక్రయం కారణంగా అనేక మండలాల్లో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. నమ్మిన కంపెనీల పేరుతో అమ్మకానికి వచ్చిన విత్తనాలు మొలకలు రాకపోవడంతో, రైతుల పంట సీజన్ పూర్తిగా దెబ్బతింది.మొలక శాతం చాలా తక్కువగా ఉండటంతో రైతులు రెండోసారి పునర్విత్తనం చేయాల్సి వచ్చిన ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో పంట ఖర్చులు పెరిగి, అప్పులు మరింత భారంగా మారాయి. పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న పంటల్లో నకిలీ విత్తనాల ప్రభావం ఎక్కువగా ఉందని రైతులు చెబుతున్నారు.రైతులు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ సకాలంలో చర్యలు తీసుకోవాలని కోరారు. డాక్టర్ చారువాక మాట్లాడుతూ నకిలీ విత్తనాలను విక్రయించిన చైతన్య అనే డీలర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి రైతుల నష్టాలకు తక్షణ పరిహారం అందించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ నీ కోరినారు ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ బాపట్ల నియోజవర్గ ఇన్చార్జి కొమ్ము తోటి కిరణ్ కుమార్, జెట్టి కాజావాలి, టి. యోహాను కె . నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో కర్లపాలెం ఎమ్ వి రాజుపాలెం చెందిన ఒక దివ్యాంగుడి కుటుంబానికి 10 కేజీలు బియ్యం ఫౌండేషన్ అధ్యక్షులు పెనుమెత్సశివాజీ రాజు అందజేసినారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ మా వంతు సహాయంగా బియ్యము, రగ్గులు, నిత్యవసర సరుకులు, అనారోగ్యంగా ఉన్నవారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన అంజి రాజు, మంతెన సతీష్ కుమార్ రాజు, రాజశేఖర్ ,కృష్ణ కాంత, వీరాంజనేయులు ,శివకుమార్ పాల్గొన్నారు.




## కోటి సంతకాల యాప్‌ను ఆవిష్కరించిన కరణం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయం నందు సోమవారం చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు కోటి సంతకాలు ఆన్లైన్ యాప్ ను మొబైల్ ద్వారా లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా చేపట్టబోయే కార్యక్రమ ఉద్దేశ్యాన్ని, దాని ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్క కార్యకర్తకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గం అధ్యక్షులు, వైఎస్సార్సీపీ నాయకులు మేరీ బాబు వాసి మల్ల వాసు బట్టు పోతురాజు మంద గిరీష్ ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోశాలకు వరిగడ్డి దాణాకు పది వేలు విరాళం

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో అద్దంకి వాస్తవ్యులు మారం వర ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక హరి హర గోశాలకు వరి గడ్డి దాణాకొరకు పదివేల రూపాయలు విరాళాన్ని గోశాల సుబ్బారావుకి అంద చేశారు. కార్యక్రమంలో రోటరీ కార్య దర్శి అలహరి హరిప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, సింగరకొండ ప్రస న్నాంజనేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకరరావు, చప్పిడి వీరయ్య, గూడా లక్ష్మీ రెడ్డి, మారం వరప్రసాద్ దంపతులు పాల్గొ న్నారు. గోవుల పోషణకు రోటరీ ఆధ్వర్యంలో దాతల ద్వారా ప్రతీ నెలా సహా య సహకారాలు అందిస్తున్నామని సెక్రటరీ హరి ప్రసాద్ పేర్కొన్నారు. పుట్టిన రోజు సందర్భంగా వరప్రసాద్ కి రోటరీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.



## రోటరీ ఆధ్వర్యంలో 458వ రక్తదానం

అద్దంకి, మేజర్‌న్యూస్: రక్త హీనతతో బాధ పడుచున్న దామావారి పాలెం నివాసి ఆకుల వెంకట సుబ్బమ్మ కు అత్యవసరముగా బి పాజిటివ్ రక్తం అత్యవసరముగా ఎక్కించ వలసినదిగా వైద్యులు సూచించారు. ఆమేరకు రక్తదాన ప్రోత్సాహకులు ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ చుండూరి మురళి సుధాకర్ రావు ప్రోత్సాహంతో రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో రోటరీ ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు రక్తదానం చేశారు. ఇది రోటరీ ఆధ్వర్యంలో 458 వ రక్తదానం. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి అలహరి హరి ప్రసాద్, సింగరకొండ దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళి సుధాకర్ రావు, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, గూడా లక్ష్మీరెడ్డి పాల్గొని, తమ్మన శ్రీనివాసరావుని అభినందించారు.

# ఆ కుటుంబాన్ని జిలేళ్లమూడి నుంచి బహిష్కరించాలి





బాపట్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆ కుటుంబం నుంచి గ్రామానికి విముక్తి కల్పించాలంటూ ప్రాధేయ పడుతున్న జిల్లెళ్లలమూడి గ్రామం.బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లెళ్లముడి గ్రామస్తులు పెద్ద ఎత్తున వచ్చారు. గ్రామంలో ఓ కుటుంబం వల్ల అనేక రకాలుగా గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని జిల్లా కలెక్టర్ కు జిల్లెళ్లమూడి గ్రామస్తులు అర్జీ అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రెసిడెంట్ గండికోట సుబ్బయ్య మాట్లాడుతూ గ్రామంలో వేల్పూరు ధర్మరావు కుటుంబం వలన గ్రామం మొత్తం రోజురోజుకి ప్రజల మధ్యలో హేళన అవడం జరుగుతుంది అని అన్నారు. గ్రామంలో ఈ కుటుంబ సభ్యులు చేస్తున్న అరాచకాలు గ్రామంలో ఉన్న మంచినీటి చెరువు నందు కుటుంబ సభ్యులంతా కలిసి మూత్ర విసర్జన చేయడం. అది చూసిన గ్రామస్తులు పలుమార్లు గ్రామస్తులంతా కలిసి హెచ్చరించినా మీరు మమ్మల్ని ఏమి చేయలేరంటూ కత్తులతో మమ్మల్ని బెదిరించడం లంటి పనులు చేస్తున్నారని అయన వాపోయారు. వేల్పూరు శ్యామ్ అనే వ్యక్తి గ్రామం మొత్తం ప్రతిరోజు తిరుగుతూ పదునైన కత్తి తీసుకొని గ్రామంలో ఉన్న అందర్నీ చంపుతానని గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు అని తెలిపారు. గ్రామంలో గుడి,బడి, గ్రామంలో ఉన్న చెరువు, ఇళ్ల స్థలాలు అన్ని నాకిందే ఉన్నాయి గ్రామస్తులంతా నా మాటే వినాలంటూ ప్రతిరోజు నానా రకాలుగా గ్రామస్తులను ఇబందులు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. గుడికి వెళ్లే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం జరుగుతుంది. కావున సంబంధిత అధికారులు మా గ్రామానికి వచ్చి ఆ కుటుంబాన్ని గురించి విచారించి శాశ్వత గ్రామ బహిష్కరణ చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ని కోరారు.

## పిజిఆర్ఎస్ కార్యక్రమానికి 65 అర్జీలు




సూర్య ప్రతినిధి, బాపట్ల మేజర్‌న్యూస్: జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల వ్రాతపూర్వక అర్జీలను సిసిఎస్ డిఎస్పి స్వయంగా స్వీకరించారు. వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, ఇతర పలు సమస్యల పై 65 అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.జి.ఆర్.ఎస్ సెల్ మహిళా ఎస్.ఐ లక్ష్మీరాజ్యం ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## క్రీస్తు దీవెనలు అందరిపై ఉండాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పరిధిలో క్రిస్మస్ పర్వదిన సందర్భంగా హెవెన్లీ వర్షిప్ టీం ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ ర్యాలీ కన్నుల పండుగ నిర్వహించారు. పట్టణంలోని విలియంత్ కాలేజీ నుండి టీచర్స్ కాలనీ వరకు వెళ్లి తిరిగి మరల అంబేద్కర్ సర్కిల్ వద్దకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో క్రీస్తు పాటలు పాడుతూ పిల్లలు పెద్దలు ప్రముఖ పాస్టర్లు వర్షిప్ టీం మెంబెర్స్ అందరు పాల్గొని ఎంతో ఉత్సాహంతో ఈ ర్యాలీ నిర్వహించారు .క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో క్రిస్మస్ అందం ఉండలి అని, ఎక్కడ జరగని విధంగా ప్రతి సంవత్సరం దిగ్విజయంగా గత నాలుగు సంవత్సరాలుగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని టీము నిర్వాహకులు ఎం. జాన్ బిన్నీ తెలిపారు



## శ్రీశైలం బయలుదేరిన టిడిపినేత తోడేటి గోపి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: శివమాలధారణ చేసిన టిడిపి నాయకులు, జిల్లాషీఫ్ సొసైటీ ప్రతినిధి తోడేటిగోపి ఇరుముడి కట్టించుకుని శ్రీశైలం బయలుదేరి వెళ్లారు.సోమవారం బెంగుళూరు నగరంలోని యలవంక వినాయకనగర్ ప్రాంతంలోని శివాలయం నుండి ప్రత్యేక పూజలుచేసి ఇరుముడి కట్టించుకుని శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా తోడేటిగోపిని తల్లిదండ్రులు, మాజీ ఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్య దంపతులు, కుటుంబసభ్యులు, బంధువులు పూలమాలలతో సత్కరించారు.

## పొలం వివాదంలో దాడి - ఫిర్యాదుదారుడికి గాయాలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం కడవకుదురు గ్రామానికి చెందిన చేదల్ల వెంకట సత్యనారాయణపై పొలం వివాదం నేపథ్యంలో వడ్డే శేఖర, వడ్డే వీర వెంకట సత్యనారాయణ, గాజుల మధు దాడి చేసిన ఘటన వెలుగు చూసింది. సివిల్ కేసు కోర్టులో ఉన్నప్పటికీ ముద్దాయిలు వివాదాస్పద భూమిలో వరి నారు వేసినట్లు తెలుస్తోంది. దీనిని వీడియో చేస్తున్న ఫిర్యాదిదారుడిపై ముద్దాయిలు బూతులు తిట్టి చేతులు, కర్రలతో దాడి చేశారు. కుడిచేయి, మోకాళ్ళ వద్ద గాయాలతో 108 ద్వారా ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సమాచారంపై ఎస్సై రమేష్ కేసు నమోదు చేశారు.

## రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని విత్తన వ్యతిరేక జీవోలను రద్దు చేయాలని రైతు సంఘం జాతీయ నాయకులు చుండూరి రంగారావు డిమాండ్ చేశారు. సోమవారం వెంకట రాజుపాలెంలో వ్యవసాయాన్ని కాపాడ దానికి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటూ సోమవారం విత్తన జీవోలు వ్యతిరేకంగా రైతు సంఘం నాయకులు నేతృత్వంలో విత్తన జీవోలను తగులు పెట్టారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల కోసం కేంద్రం కాంట్రాక్టు వ్యవసాయ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. పంటలు కనీసం మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలన్నారు. ప్రజలు రైతులు హక్కులను ప్రధాని మోదీ హరిస్తున్నారని అన్నారు విత్తనాలుపై కార్పొరేట్ జోకాన్ని నివారించాలన్నారు. మాజీ సర్పంచ్ జజ్జన మాజీ సర్పంచ్ జజ్జర శరత్ బాబు మాట్లాడుతూ గతంలో తీసుకొచ్చిన కేంద్ర వ్యవసాయ చట్టాలు రద్దు చేయాలని దేశంలో పంటల కు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాటిని నివారించ దంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమ య్యాయి అన్నారు. చుండూరి సుబ్బారావు మాట్లాడుతూ పేదరికం తగ్గిస్తామని పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వ్యవసా యాన్ని లాభసాటి చేస్తామన్న ప్రభుత్వాలు నేడు సమాధానం చెప్పడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో చుండూరి రామాంజనేయులు, మార్నేని నాగేంద్రం, శ్రీదేవి, సిహెచ్ సుశీల, ఈదర మల్లేశ్వరి, సిహెచ్ రజిని, రజిని, పాటిబండ్ల పద్మావతి, పాటిబండ్ల ప్రసాదరావు, చుండూరి పద్మావతి, సిరిగిరి వెంకటసుబ్బయ్య, దావులూరి వెంకటేశ్వర్లు, రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో భోజన వసతి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్ట్ సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ, ప్రేమ-పరమార్థంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందం అనిపిస్తోంది. మానవసేవే మాధవసేవ అన్న భావనతో మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలదు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు గౌస్, కాసింపీరా, కిషోర్ బాబు, మెర్లిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు




కనిగిరి, మేజర్‌న్యూస్: కెటిసి ఎడ్యుకేషనల్ - రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నవోదయ మోడల్ టెస్ట్ లు రెండు నిర్వహించారు. అందులో మొదటిబహుమతి 2 వేలు ,రెండవ బహుమతి 1500 ,మూడవ బహుమతి 1000 రూపాయలుగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. మొదటి మోడల్ టెస్ట్ - 1లో మొదటి బహుమతి కెటి సి స్టడీ సర్కిల్ విద్యార్థినీ శాన్విక, రెండవ బహుమతి కె.రాకేష్, మూడవ బహుమతి కె.దోహిత్ లకు అందజేశారు. రెండవ మోడల్ టెస్ట్‌లో మొదటి బహుమతి రిత్విక్, లాస్య, రెండవ బహుమతి శాన్విక, మూడవ బహుమతి మన్విత సాధించారు. ఈ ప్రైజ్ మనీ కెటిసి స్టడీ సర్కిల్ చైర్మన్ డా.కెటిసి పాపారాయుడు, కెటిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగింది.



## బాలికల హాస్టల్‌లో వసతులు పట్ల సంతృప్తి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: బాలికల సమీకృత వసతి గృహంలో వసతులు సంతృప్తికరంగా ఉందని జిల్లా రెవిన్యూ అధికారి చిన్న ఓబులేసు తెలిపారు. సోమవారం రాత్రి మండల కేంద్రమైన కొత్తపట్నం బాలికల సమీకృత హాస్టల్ నందు ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వసతులు గురించి ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాలికల హాస్టల్ను పరిశీలించడం జరిగిందన్నారు. విద్యార్థినిలతో మాట్లాడి హాస్టల్ పరిస్థితులు మెనూ పాటిస్తున్నారా లేదా టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉన్నాయా లేవని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలతోపాటు కలసి భోజనం చేయడం జరిగింది. భోజనం సంతృప్తికరంగా ఉందన్నారు. అయితే టాయిలెట్స్ పరిశుభ్రంగా లేవని ఈసారి తనిఖీ చేసే సమయంలో పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ చుట్టూ ఉన్న ప్రహరీ తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీ నాయక్ హాస్టల్ వార్డెన్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట వారి కాంప్లెక్స్ ప్రారంభించిన తాండ్ర



బాపట్ల మేజర్‌న్యూస్: మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్ట ఆదిశేష రెడ్డి తల్లిదండ్రుల పేరుతో బాపట్ల మండల పరిధిలోని హనుమాన్ నగర్ లో ఏర్పాటు చేసుకున్న పుట్ట వారి కాంప్లెక్స్ ను సోమవారం మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాంబశివ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సందర్భంగా తాండ్ర మాట్లాడుతూ ఆర్మీలో ఉన్నత స్థానమైన సుబేదార్ ర్యాంక్ నుండి రిటైర్మెంట్ తర్వాత బయట సమాజంలో కూడా మంచి పేరు ప్రతిష్టలు పొందటమే కాకుండా వారి తల్లి తండ్రుల పేరు మీద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకోవడం సంతోషదాయకం అని కొనియాడారు. వారికి మాజీ సైనికుల తరఫున బహుమతిని అందజేశారు. కార్యక్రమాలు మాజీ సైనికులు సుంకర శేషగిరిరావు చలికొండ వెంకట కృష్ణా రావు షేక్ మోహిద్దిన్ పువ్వాడ ఎలమంద షేక్ నిజాముద్దీన్ తోట దుర్గారావు మాధవిలత కే అంజనేయులు మాధవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.